

గానగంధర్వ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

వివరాలు 3 లో


RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7569677170



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :187 సంపాదకులు: కలిచేటి వెంకయ్య శుక్రవారం 5 జూన్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad




# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు..

ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!

డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం

2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన

ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు

గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు

ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు

**న్యూఢిల్లీ:** నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆగడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రిం చిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం. నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజక వర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.



# రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు..

-భయాన్ని సృష్టించవద్దని బీజేపీ హెచ్చరిక

దేశంలో ఆర్థిక సునామీ తప్పదని

-రాహుల్ గాంధీ హెచ్చరిక

-ఇది కేవలం భయాన్ని సృష్టించడమేనని తిప్పికొట్టిన బీజేపీ

-దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పలు గణాంకాలు విడుదల

2 లో

# మమతకు భారీ షాక్

బీజేపీ వైపు 20 మంది టీఎంసీ ఎంపీల చూపు!

టీఎంసీలో తీవ్రరూపం దాల్చిన సంక్షోభం

ప్రతిపక్ష నేతగా రెబల్ ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీకి గుర్తింపు

బీజేపీతో టచ్‌లో 20 మంది టీఎంసీ ఎంపీలు ఉన్నట్లు ఊహాగానాలు

మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై అసంతృప్తితోనే తిరుగుబాటు

బెంగాల్‌లో పార్టీ కమిటీలన్నింటినీ రద్దు చేసిన టీఎంసీ



పశ్చిమబెంగాల్: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ చరిత్రలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మొదలైన అసమ్మతి, ఇప్పుడు ఎమ్మెల్యేల తిరుగుబాటుతో తీవ్ర స్థాయికి చేరింది. ఈ సంక్షోభం రాష్ట్రానికే పరిమితం కాకుండా, ఢిల్లీకి కూడా పాకింది. ఏకంగా 20 మంది లోక్‌సభ సభ్యులు పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు మమతా బెనర్జీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. జూన్ 3న, పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీని ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ గుర్తించారు. తమకు 58మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని రెబల్ వర్గం ప్రకటించింది. దీంతో అసెంబ్లీలో మమతా బెనర్జీ వర్గం బలహీనపడింది. మొత్తం 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేలలో అధికశాతం మంది రెబల్ వర్గం వైపు ఉన్నారు. ఏప్రిల్-మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరపడిన తర్వాత ఈ సంక్షోభం మొదలైంది. ప్రతిపక్ష నేత ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న

మిగతా 2లో...

# చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే సమావేశం

హాజరైన పవన్ కల్యాణ్, మాధవ్

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశం

హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలపై వేడుకలకు సన్నాహాలు

కార్యక్రమాల కార్యాచరణపై నేతల మధ్య కీలక చర్చ



**అమరావతి, సింధూరదర్శిని:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై భాగస్వామ్య పక్షాల నేతలు దృష్టి సారించారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కీలకనేతలు సమావేశమై దీనిపై చర్చించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు.

మిగతా 2లో...

# ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు

మూడు రోజులు ఆలస్యంగా దేశంలోకి ప్రవేశం

దేశవ్యాప్త వర్షాకాలానికి ఆరంభం

రైతుల్లో కొత్త ఆశలు

జులై మధ్య నాటికి దేశమంతటా విస్తరించే అవకాశం

దేశ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే వార్త



దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1వ తేదీన రావాల్సిన రుతుపవనాలు, ఈసారి మూడు రోజులు ఆలస్యంగా వచ్చాయి. కేరళ తీరంలో వాతావరణం అనుకూలంగా మారడంతో ఇవి దేశంలోకి

మిగతా 2లో...

# గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నత స్థాయి సమీక్ష

సికిల్ సెల్ అనీమియా నిర్మూలన, పెసా చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి

గిరిజనుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చర్యలు

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య




**విజయవాడ, సింధూరదర్శిని:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగ పరమైన రక్షణలు, ఉద్యోగుల సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య (రాష్ట్రతీఅ ాాఖ్ఖుతీ ాాఆఅస్త్రష్ట ాాతీఖు) మరియు సభ్యుల బృందం తెలిపారు. గిరిజనుల హక్కులను పరిరక్షించడం, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. స్థానిక వివంతా (గేట్ వే) హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయల సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య, కమిషన్ సభ్యులు

మిగతా 2లో...



# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

పేర్ని నాని సవాల్

బియ్యం దొంగతనం చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారన్న పేర్ని నాని

దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్

డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవని వ్యాఖ్య

**విజయవాడ, సింధూరదర్శిని:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై

మిగతా 2లో...

# ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే వర్షాకాలానికి ఇది ఆరంభం అని చెప్పవచ్చు. ఈ వార్తతో దేశంలోని రైతులు, మార్కెట్ వర్గాలు, ఆర్థిక నిపుణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. భారత్‌లో వ్యవసాయ రంగం ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడి సాగుతోంది. మొత్తం సాగవుతున్న భూమిలో దాదాపు 51 శాతం ప్రాంతానికి ఈ రుతుపవన వర్షాలే ప్రధాన ఆధారం. కోట్లాది మంది ప్రజల జీవనోపాధి, గ్రామీణ ప్రాంతాల ఆదాయం ఈ వానలపైనే ఆధారపడి ఉన్నాయి. రుతుపవనాలు సకాలంలో వస్తేనే పంటల దిగుబడి పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి. వర్షాల వల్ల గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్థిక వృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. కేరళను తాకిన ఈ రుతుపవనాలు రాబోయే రోజుల్లో దశలవారీగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి. జులై మధ్య నాటికి దేశం మొత్తాన్ని కమ్ముకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే కొన్ని వారాల పాటు ఇవి ఎంత వేగంగా ముందుకు సాగుతాయనేది చాలా కీలకంగా మారనుంది.

# మమతకు భారీ షాక్

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయాన్ని రెబల్ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ వ్యవహార శైలి, ఎన్నికల ఓటమి తర్వాత ఆయన పెత్తనం చెలాయించడమే ఈ తిరుగుబాటుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. తామంతా మమతా బెనర్జీ నాయకత్వాన్ని గౌరవిస్తామని, కానీ అభిషేక్ పెత్తనాన్ని సహించబోమని రెబల్ ఎమ్మెల్యేలు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, సుమారు 20 మంది టీఎంసీ ఎంపీలు బీజేపీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమైతే, పార్లమెంటులో మమతా బెనర్జీ బలం మరింత క్షీణిస్తుంది. ఇటీవల మమత నిర్వహించిన నిరసన కార్యక్రమానికి కేవలం ఆరుగురు ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరుకావడం ఆమె చుట్టూ విధేయుల సంఖ్య తగ్గుతోందనడానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ తిరుగుబాటు నేపథ్యంలో టీఎంసీ బెంగాల్‌లోని అన్ని కమిటీలను రద్దు చేసి, ఆత్మపరిశీలన చేసుకుంటామని ప్రకటించింది.

# చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే దానిపై నేతలు ప్రధానంగా చర్చించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ, భవిష్యత్ ప్రణాళికలపై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు ఉండాలని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నేతలు నిర్ణయించినట్టు సమాచారం.

# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్రలను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సులో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి ఒక సవాల్ విసిరారు. “నేను బియ్యం దొంగతనం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు నిజంగా ధైర్యముంటే, నాపై విచారణ జరిపించి నన్ను జైల్లో పెట్టండి. 2029 నాటికి చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుంది. అంతవరకు మీకు చేతనైతే, దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి” అంటూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం మొదట క్రీడా కోటాను 3 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చిందని, ఆ తర్వాత 382 మంది ఎంపికయ్యారని చెప్పిందని.. కానీ ఇటీవలే ఆటల సంఖ్యను 29 నుంచి ఏకంగా 67 కి పెంచి, అందులో ‘బ్రిడ్జ్’ (పేకాట) ను కూడా చేర్చారని విమర్శించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత 9 నెలలుగా ఎందుకు బహిరంగపరచడం లేదు? ఐఏఎస్ అధికారి సంతకం కూడా లేకుండా ఆ లిస్ట్‌ను ఎలా విడుదల చేశారు? ఇప్పుడు కార్డు గేమ్స్ (పేకాట) ఆడేవారిని ఎంపిక చేయలేదని ప్రభుత్వం ఎందుకు మాట మారుస్తోంది? అని ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి హోంమంత్రి అనితను ఒక కవచంలా వాడుకుంటోందని పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అరాచకాలపై నోరు మెదపని ప్రభుత్వం.. ప్రతిపక్షాలు డీఎస్సీ స్కామ్‌ను లేవనెత్తినప్పుడు మాత్రం హైపర్‌యాక్టివ్‌గా మారుతోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన ‘పాపాలు’ చంద్రబాబును, ఆయన మంత్రులను వదిలిపెట్టవని పేర్ని నాని హెచ్చరించారు.

## నేడు అద్దంకిలో ‘మీకోసం’ కార్యక్రమం

### హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి సింధూరదర్శిని: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారంఅద్దంకిలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు అద్దంకికి చేరుకోనున్న మంత్రి, ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధ్యక్షతన నిర్వహించే ‘మీకోసం’ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రాహుల్ ‘ఆర్థిక సునామీ’ వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ:** దేశంలో త్వరలో ‘ఆర్థిక సునామీ’ రాబోతోందని, ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేసింది. బుధవారం కాంగ్రెస్ గిరిజన విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, దేశంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. గతంలో ఆర్థిక ఒత్తిళ్ల నుంచి దేశాన్ని కాపాడిన వ్యవస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను అణచివేసేందుకు ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించే అవకాశం ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ ఆరోపణలపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు, ఇది కచ్చితంగా భయాన్ని వ్యాప్తి చేయడమేనని విమర్శించారు. గత దశాబ్ద కాలంలో ఆర్థిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన అమ్మకాలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, భారీ విదేశీ మారక నిల్వలు వంటివి ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. సునామీ 2013లో వచ్చిందని, ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే, బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్రమంత్రి, జేడీ(యూ) నేత లలన్ సింగ్ స్పందిస్తూ, రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని పలువురు బీజేపీ నాయకులు విమర్శించారు.

# గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నత స్థాయి సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

జటోతు హుస్సేన్, నిరుపమ్ చక్మా, కమిషన్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ సింగ్, డైరెక్టర్ డా. పి. కళ్యాణ్ రెడ్డి లతో మాట్లాడుతూ... రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు, గిరిజన ప్రాంతాల్లోని వాస్తవ పరిస్థితులను సమీక్షించేందుకు నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్‌సీఎస్‌టీ) బృందం రాష్ట్రంలో పర్యటించామన్నారు. రాష్ట్ర స్థాయి సమీక్షకు ముందు రెండు నుంచి మూడు రోజుల పాటు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు సేకరించడం కమిషన్ ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా సమస్య తీవ్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఈ వ్యాధి నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా కళాశాలల్లో విద్యార్థులతో ‘యువ సంవాద్’ కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతలో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేటి సోషల్ మీడియా యుగంలో యువత సరైన దిశగా పయనించాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నిర్వహించే ‘మన్ కీ బాత్’, ‘పరీక్షా పే చర్చ’ కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకంగా



నిలుస్తున్నాయని తెలిపారు. పెసా చట్టం పరిధిలోని గిరిజన ప్రజలతో ప్రత్యేకంగా ‘జన సంవాద్’ కార్యక్రమం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను కమిషన్ సేకరిస్తోందని చెప్పారు. గిరిజన స్వపరిపాలనకు ఉద్దేశించిన పెసా చట్టం పూర్తిస్థాయిలో అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల పర్యటనల్లో సేకరించిన ఫీడ్‌బ్యాక్‌ను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే గౌరవ గవర్నర్ దృష్టికి కూడా కీలక అంశాలను తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరగబోయే రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో గిరిజనుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పెసా చట్టం అమలు స్థితి, సికిల్ సెల్ అనీమియా నివారణ చర్యలపై సమగ్ర చర్చ జరపనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, కమిషన్ కార్యక్రమాలు ప్రజల్లోకి చేరాలంటే మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అందుకే ప్రతి పర్యటనలో మీడియాతో ప్రత్యక్షంగా మాట్లాడి, క్షేత్రస్థాయి అంశాలను ప్రజలకు చేరవేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎమ్.ఎమ్ నాయక్, డైరెక్టర్ ఎస్. భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర పర్యాటకానికి ‘గ్లోబల్’ కిరీటం.. ”బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్”గా ఆంధ్రప్రదేశ్

గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ 2026 వేదికగా అవార్డు అందుకున్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి/తిరువనంతపురం (కేరళం): ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలోని అపారమైన పర్యాటక వనరులను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో కూటమి ప్రభుత్వం చూపిన అసాధారణ ప్రతిభకు గానూ దక్షిణాదిలోనే అతిపెద్ద ట్రావెల్ అండ్ ట్రేడ్ ఎక్స్‌పో అయిన ‘గ్లోబల్ ట్రావెల్ మార్కెట్-2026’ఆంధ్రప్రదేశ్‌ను “బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్”గా ఎంపిక చేసింది. కేరళలోని కోవాలం ‘లీలా తిరువనంతపురం రావిజ్ హోటల్’లో జరిగిన ప్రతిష్ఠాత్మక బిజినెస్-టు-బిజినెస్, బిజినెస్-టు-కన్స్యూమర్ పర్యాటక వేదికపై, దేశవిదేశాల ప్రముఖుల సమక్షంలో కేరళం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి పి.సి. విశ్వనాథ్, ఎమ్మెల్యే మురళీధరన్, త్రివేంద్రం మేయర్ వి.వి.రాజేష్ ల చేతుల మీదుగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ అవార్డును సంతోషంగా స్వీకరించారు. ఉత్తమ పర్యాటక ప్రచార రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రెండో రోజు కేరళం పర్యటనలో భాగంగా అవార్డు స్వీకరించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ భావోద్వేగంతో మాట్లాడుతూ... “తిరువనంతపురం వేదికగా ఈ అరుదైన పురస్కారాన్ని అందుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఈ గుర్తింపును అందించిన నిర్వాహకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డును నేను ఒక వ్యక్తిగత గౌరవంగా కాకుండా.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మా పర్యాటక భాగస్వాములు మరియు ఏపీ ప్రజలు అందరూ కలిసి చేసిన సంయుక్త కృషికి దక్కిన గౌరవంగా భావించి స్వీకరిస్తున్నాను.

సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి ‘పారిశ్రామిక హోదా’ కల్పించడంతో పాటు, నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు క్యాపిటల్ సబ్సిడీలు, 100% ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ ఇస్తూ ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు పెద్దపీట వేశారు. పీపీపీ విధానంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ 7 యాంకర్ పర్యాటక హబ్‌లతో పాటు 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్లను అభివృద్ధి చేస్తున్నాం. ‘వికసిత్ భారత్ - 2047’ లక్ష్యంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే మా సంకల్పం..భారతదేశ పర్యాటక వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్ ఒక బలమైన శక్తిగా ఎదుగుతోందనే నమ్మకాన్ని ఈ సత్కారం మరింత బలోపేతం చేసింది” అన్నారు.పర్యాటకం అనేది కేవలం ప్రయాణం మాత్రమే కాదని.. అది సమాజంలోని కళాకారుల నుండి వ్యాపారవేత్తల వరకు ప్రతి ఒక్కరికీ ఉపాధిని, జీవనోపాధిని కల్పించే ఒక ఆర్థిక వృద్ధి ఇంజిన్ అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు.

అంతకుముందు, ‘గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ 2026’ ఎగ్జిబిషన్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పర్యాటక స్టాల్‌ను ప్రారంభించి, పర్యాటక విశేషాల బ్రోచర్లను స్వయంగా పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ టూర్ ఆపరేటర్లతో ముఖాముఖి చర్చించి, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటకులను ఆంధ్రప్రదేశ్ వైపు ఆకర్షించడం కోసం నిర్వహిస్తున్న ‘హాలిడే ఇన్ ఏపీ’ క్యాంపెయిన్‌ను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటక వృద్ధిని చూసి ప్రభావితమైన నిర్వాహకులు వచ్చే ఏడాది (సెప్టెంబర్ 27, 2027) వరల్డ్ టూరిజం డే సందర్భంగా ‘ఒవీ 2027’ ఎక్స్ పోను ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహిస్తామని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ ప్రారంభోత్సవంలో ప్రసంగించిన మంత్రి దుర్గేష్..ఏపీలో వెల్ నెస్, క్రూయిజ్ టూరిజం లో ఇన్వెస్ట్ చేయండి.. ఇదే బెస్ట్ టైమ్ అని పిలుపునిచ్చారు. తద్వారా ఇన్వెస్టర్లు బెనిఫిట్ అవుతారని చెప్పారు.





# గానగంధర్వ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

**బాలు విగ్రహం, ఎన్టీఆర్ పార్క్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న వీపీఆర్ ఫౌండేషన్**

**విగ్రహం ఉన్నా లేకపోయినా ఆయన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**బాలు 80వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

నెల్లూరు (సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు నడిబొడ్డున ప్రముఖ నేపథ్య గాయకులు, గానగంధర్వ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి కి, వేదిక మీదున్న పెద్దలు అందరికీ, ఎస్పీ బాలు కుటుంబ సభ్యులకు నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ రోజు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం వెంకయ్య నాయుడు చేత ఆవిష్కరించుకోవడం నెల్లూరు ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు. విగ్రహ సమన్వయ కమిటీ సభ్యులు ప్రభు చెప్పినట్లు, బాలు ఆయన జీవితంలో ఏ వ్యక్తి గురించీ ప్రత్యేకంగా పాట పాడలేదు. కానీ, 2018లో నాకు అమెరికాలో ఓ అవార్డు వస్తున్న సందర్భంలో నా గురించి ఇక్కడ బాలు ప్రత్యేకంగా పాట పాడారని, దాన్ని అమెరికాలో రిలీజ్ చేశారని, ఈ విషయాన్ని తాను ఎప్పటికీ మర్చిపోలేనని ఎంపీ గుర్తుచేసుకున్నారు. గతంలో నెల్లూరులో నా కన్వెన్షన్ సెంటర్ ప్రారంభించినప్పుడు కూడా బాలు , ఎస్పీ చరణ్ కూడా వచ్చారని తెలిపారు. బాలు అమ్మ ఉన్నప్పుడు కాపు వీధిలో ఉండే వారి ఇంటికి కూడా తాను రెండు సార్లు వెళ్లానని చెప్పారు. మనం అందరం ఎప్పటికీ నెల్లూరు వాసిగా బాలసుబ్రహ్మణ్యం ని గుర్తుంచుకోవాలని, ఆయన్ను సన్నిహితులు, మిత్రులు అందరూ ప్రేమగా 'మణి' అని పిలుచుకునేవారని పేర్కొన్నారు.

విగ్రహం నిర్వహణ బాధ్యతలు తీసుకున్న వీపీఆర్ ఫౌండేషన్ నెల్లూరులో మంచి సెంటర్లలో బాలు విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన విగ్రహ కమిటీ సభ్యులను ఎంపీ అభినందించారు. కమిటీ సభ్యులు ప్రభు, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరినట్లుగా.. బాలు విగ్రహం నిర్వహణ బాధ్యతలను వీపీఆర్ ఫౌండేషన్ తరఫున తీసుకుంటున్నామని ఎంపీ ప్రకటించారు. దాంతో పాటు ఎన్టీఆర్ పార్కు నిర్వహణను కూడా తామే చూస్తామని, ఇప్పటికే అన్నమాచార్యుల విగ్రహం నిర్వహణను కూడా చూస్తున్నామని తెలిపారు. మాకు కూడా బాలు ఎప్పటికీ గుర్తుండిపోతారని, ప్రతి రోజు కూడా మా మనుషులు వచ్చి ఆయన విగ్రహానికి సేవలు చేయడం మాకు గర్వకారణమని, మంచి వ్యక్తులకు మంచి చేయడం ఎప్పటికీ నిలిచిపోతుందని స్పష్టం చేశారు. వెంకయ్యనాయుడి చొరవ ప్రోత్సాహంతోనే ఈ రోజు నెల్లూరులో బాలు విగ్రహం ఆవిష్కరణ ఇంత విజయవంతంగా జరుగుతోందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. అలాగే పద్మవిభూషణ్ డాక్టర్ కేఐ వరప్రసాద్ రెడ్డి ఇంత ప్రాధాన్యం ఇచ్చి హైదరాబాద్ నుంచి విచ్చేశారని, ఆయన మళ్లీ ఈ నెల 9వ తేదీన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమానికి (గవర్నర్ వచ్చే కార్యక్రమానికి) నెల్లూరుకు రావాల్సి ఉందని అన్నారు. అంత తీరిక లేని షెడ్యూల్‌లో కూడా ఆయన బాలు విగ్రహావిష్కరణకు వచ్చారంటే ఆయన బాలు కి ఇచ్చిన ప్రాధాన్యత ఏంటో అందరూ అర్థం చేసుకోవాలని ఎంపీ ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.


**చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి:** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. బాలసుబ్రమణ్యం కి నెల్లూరుకి విడదీయరాని బంధం ఉందని అన్నారు. కేవలం విగ్రహాలు పెడితే ఆయన బంధం పూర్తయ్యేది కాదని, విగ్రహం ఉన్నా లేకపోయినా ఆయన చిరస్థాయిగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోయే వ్యక్తి అని చెప్పారు. ప్రజల మనసుల్లో నిలిచిపోవాల్సిన వ్యక్తి అని ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతంగా పూర్తి చేసే విగ్రహ సమన్వయ కమిటీ సభ్యులు శివప్రభాత్ రెడ్డి కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మన నెల్లూరు ముద్దుబిడ్డ, గొప్ప కళాకారుడి విగ్రహాన్ని నెల్లూరు నడిబొడ్డులో అందరి సహకారంతో ఏర్పాటు చేశారని హర్షం వ్యక్తం చేశారు. శివప్రభాత్ రెడ్డి ఎస్పీ బాలసుబ్రమణ్యం పైన ఉన్న ప్రేమను ఈ విధంగా చూపుకున్నారని, బాలసుబ్రమణ్యం నెల్లూరుకు వచ్చినప్పుడు ఆయన ఎంతో ప్రేమగా బాలు వెంటే ఉండేవారని గుర్తుచేశారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహానికి, అలాగే ఇక్కడ ఉన్న పార్క్ నిర్వహణ బాధ్యత లభించడాన్ని విపిఆర్ ఫౌండేషన్‌కు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షులు ఆచార్య సీఎంకే రెడ్డి , విగ్రహ కమిటీ సభ్యులు శివప్రభాత్ రెడ్డి, ప్రభు, ఎస్పీ చరణ్, సంగీత దర్శకులు కీరవాని, మణిశర్మ పాల్గొన్నారు.



## మాజీ ఉపరాష్ట్రపతి ఘనస్వాగతం: బిజెపి నాయకులు

గూడూరు( సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కు గూడూరు నగర మండల పార్టీ బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. గురువారం చెన్నై నుండి వెంకటాచలం వెళ్లేందుకు గూడూరుకు ట్రైన్ లో వచ్చిన వెంకయ్యనాయుడు కు బిజెపి నాయకులు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు నగర మండల పార్టీ అధ్యక్షులు దయాకర్, పార్టీ నాయకులను పరిచయం చేసుకొని పార్టీ అభివృద్ధి పై ఆరా తీశారు. వెంకయ్య నాయుడుకు స్వాగతం పలికిన వారిలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, శ్రీ శ్రీ మూలస్థానేశ్వర భూదేవి సమేత ఆలయ చైర్మన్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, సీనియర్ బిజెపి నాయకులు చెంచు రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ ఐ సురేష్ బాబు ఓ బి సి మోర్చా అధ్యక్షులు కటికల సురేష్ బీజేపీ పట్టణ కోశాధికారి నిరంజన్ యువ మోర్చా అధ్యక్షులు శివ, తదితరులున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి



మర్రిపాడు( సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; జిల్లాలో పేకాట, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు మర్రిపాడు పోలీసులు గురువారం చుంచులూరు శివారు ప్రాంతంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.3,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉన్న ప్రజలు వెంటనే డయల్-112 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 919392903413 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ దాడిలో మర్రిపాడు ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వెనుకబడిన బిఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలి

**ఓటర్ల జాబితా సవరణ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి (సింధూర దర్శిని) 4 జూన్ తిరుపతి జిల్లా ; స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. గురువారం స్థానిక సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన బూత్ లెవల్ అధికారులతో ( బి ఎల్ ఓ లు) ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం ప్రతి బి ఎల్ ఓ బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని బూత్‌లలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వెనుకబడిన బి ఎల్ ఓ వెంటనే పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని పేర్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్, ఇంటింటి సర్వే, డేటా అప్‌డేషన్ తదితర అంశాల్లో వెనుకబడిన సిబ్బంది వెంటనే పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేకపోతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోపు ఓటర్ల జాబితా పక్రియ పనులు పూర్తి కాకపోతే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. సమీక్షా సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ విధుల్లో నిర్లక్ష్యం వహించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, దాని ఖచ్చితత్వం కోసం బి ఎల్ ఓ లు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్‌లో వెనుకబడిన బూత్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు.

**ప్రతి అధికారి సిబ్బంది బాధ్యతగా నిర్వహించాలి**

జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అప్పగించిన విధులను ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రతి బి ఎల్ ఓ తమ పరిధిలో ఇంటింటి సర్వేను వేగవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, ఎన్నికల విభాగ అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత బి ఎల్ ఓ లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖునీ:మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



కోట ( సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు నియోజకవర్గం లోని కోట మండల ప్రజా పరిషత్ ఉప ఎన్నికల సందర్భంగా గురువారం తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి , ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ , స్థానిక నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి , ఎంపీటీసీ లతో కలిసి కోటలో పర్యటించి అధికార పార్టీ ఆగడాలను మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కోట ఎంపీపీ ఉప ఎన్నిక జరిగిన రోజును బ్లాక్ డే గా అభివర్ణించాలని తెలిపారు. కోట ఎంపీపీ ఉప ఎన్నికల్లో టిడిపి దిగజారుడు రాజకీయం చేసిందన్నారు. ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అక్రమాలకు పాల్పడింది అని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి అప్రజా స్వామి కంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రైం న్యూస్

## ఐస్ క్రీమ్ ఆటోని ఢీకొన్న స్కూటీ


### స్కూటీ నడుపుతున్న వేమయ్యకు గాయాలు



గూడూరు( సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; ఐస్ క్రీమ్ ఆటోని స్కూటీ ఢీకొన్న ఘటన సైదాపురం లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు సైదాపురం మండలం లింగసముద్రం గ్రామానికి చెందిన వేమయ్య అనే వ్యక్తి తన ఇంటికి సంబంధించిన వస్తువులు కొనేందుకు సైదాపురం కి బైక్ పై వస్తుండగా మలుపు వద్ద స్కూటీ అదుపు తప్పి ఐస్క్రీమ్ ఆటో ను ఢీ కొనడంతో స్కూటీ నడుపుతున్న వేమయ్య కు తలకు బలమైన గాయాలు అవ్వడం తో 108 కి కాల్ చేయగా సకాలంలో స్పందించిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వేమయ్యను 108 లో గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ టీ తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి , దర్యాప్తు చేస్తున్నామన్నారు. సకాలంలో 108 సిబ్బంది వేమయ్యను హాస్పిటల్ కి తరలించడంతో ప్రాణాపాయం తప్పిందని ఈఎంటి బాబురావు , పైలట్ బివి రమణయ్య కు కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# పేదలకు సేవ చేయడమే సి.ఆర్.ఫౌండేషన్ లక్ష్యం

### సి.ఆర్.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ



గూడూరు (సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు మండల పరిధిలోని పారిచర్ల వారి పాలెంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చావా వాసుదేవ రావు కి చెందిన ఎకరా భూమిని సి.ఆర్ ఫౌండేషన్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా ఆస్థలాన్ని నారాయణ మరియు సి ఆర్ ఫౌండేషన్ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా సి.ఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైగా ప్రారంభించబడిన సి ఆర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. హైదరాబాదులో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ దేశంలోనే అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించి 150 మంది సీనియర్ సిటిజనులకు నిర్ణయంగా ఉందన్నారు. సి ఆర్ ఫౌండేషన్ తరపున ఒక మహిళ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మరియు సిఆర్ పాలి క్లినిక్, ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, విశాలమైన గ్రంథాలయం, తదుపరి కార్యకలాపాలు విజయవంతంగా నడుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరులో నాలుగు ఎకరాల్లో విస్తీర్ణంలో సి ఆర్ ఫౌండేషన్ పేరుతో ఓల్డ్ ఏజ్ హోమ్, ఆర్ఫన్స్ చిల్డ్రన్ హోం నిర్మించబోతున్నట్లు తెలిపారు. కడపలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హోమ్ నీవచ్చే నెల నుంచి ప్రారంభించడం జరుగుతోంది. ఈ సందర్భంగా గూడూరులో చావా వాసుదేవరావు దాతృత్వంలో, వాళ్ల సతీమణి, కుమారుడు చావాహర్షవర్ధన్ పేరుతో సిఆర్ ఫౌండేషన్ అనుబంధంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కే.నారాయణ, వాసుదేవరావు వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ విలేకరుల సమావేశంలో ఎతీ ఫౌండేషన్ సభ్యులు పి పావని,బి కే ఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్, సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, చిలుకూరు మండల కార్యదర్శి జి రమేష్, గూడూరు నగర కన్వీనర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీపీ బలనిరూపణ ఎన్నికల్లో టిడిపి కైవసం

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
### ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎంపికైన ఎంబేటి శశి

కోట ( సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు నియోజకవర్గం కోట మండలం ఎంపీపీ బల నిరూపణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి. ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎంబేటి శశి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ రాజకీయ అనుభవం ముందు, వైసిపి నేతల వ్యూహాలు, ప్రలోభాలు టిడిపి ముందు పని చేయలేదు. టిడిపికి చెందిన ఏడు మంది ఎంపీటీసీ సభ్యులతో పూర్తి మెజార్టీతో ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో , డిఎల్డిఓ వాణి రెడ్డి, తాసిల్దార్ జె జె రావు, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి , దువ్వూరు రాజశేఖర్ రెడ్డి , మట్టం శ్రావణి రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి , కిషోర్ నాయుడు , సర్వోత్తమ రెడ్డి, గుండాల లీలావతి, తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్ది సినిమా టికెట్ల ధరలు పెంచడం బాధాకరం

### జాతీయ నాయకులు నారాయణ వెల్లడి




గూడూరు (సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా; పెద్ది సినిమా ప్రీమియర్ షో మరియు వారం రోజులపాటు అధిక ధరలు టికెట్ల ధరలు పెంచడం బాధాకరమని సిపిఐ జాతీయ నాయకులు నారాయణ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పెద్ది సినిమా విడుదల థియేటర్ వద్ద సిపిఐ జాతీయ నాయకులు నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది సినిమా విడుదల సందర్భంగా ప్రీమియర్ షో మరియు వారం రోజులపాటు అధికారులు అమ్ముకోవచ్చని అనుమతులు ఇవ్వడం బాధాకరమని అన్నారు.గతంలో సినిమాలు చూసేందుకు ప్రజలు ఎక్కువగా వచ్చే వారిని అధిక ధరల కారణంగా నేడు పేద , మధ్యతరగతి ఎవరూ రావడం లేదని ధరలు ఇలాగే పెంచుకుంటూ పోతే సినీ పరిశ్రమ చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ , సునీల్, శశిధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆర్ ఓ లతో ఎన్నికల ఉన్నతాధికారులు సమావేశం: కమిషనర్ వై ఓ. నందన్





నెల్లూరు (సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) రూపకల్పనకు తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల ఈ.ఆర్.ఓ లతో ఎన్నికల ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాన్ని తిరుపతి పట్టణంలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. సమావేశానికి నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ నియోజకవర్గం – 117 ఈ.ఆర్.ఓ / కమిషనర్ వై.ఓ నందన్ హాజరయ్యారు.

# కాన్వెంట్‌లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

### ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి

గూడూరు (సింధూర దర్శిని) 4 జూన్ నెల్లూరు జిల్లా ; చిల్లకూరు వడ్డీ పాలెం లోని అంగన్వాడి కేంద్రంలో మన అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మెహబూబీ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం జూన్ 1వ తేదీ నుండి 20 తేది వరకు జరుగుతున్నాయని, పిల్లలను మూడు సంవత్సరాలు నిండిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో కూడిన విద్యను నేర్పిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా కాన్వెంట్ లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ,మరియు సంపూర్ణ ఆహారం కూడా అంగన్వాడి కేంద్రంలో లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ శారదంబ, సూపర్వైజర్లు ఎన్. రేణుకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పెంచలమ్మ, ఇందిరావతి , హెల్పర్ విజయమ్మ, ఆశ వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ కళ్యాణ శ్రీనివాసుడు




తిరుపతి సింధూరదర్శిని: నారాయణ వనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి 7 గంటలకు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై స్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. వాహనం ముందు భక్తజన బృందాల కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియ నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనంపై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నారు. వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, చెంగల్ రాయులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోరంట్లలో వైసీపీ ఆత్మీయ సమావేశం

### నాయకులు, కార్యకర్తలతో బలసాని కిరణ్ కుమార్ మమేకం

ప్రత్తిపాడు సింధూరదర్శిని: ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ శుక్రవారం గుంటూరు రూరల్ మండలంలోని గోరంట్ల గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షులు డొక్కు కాటమరాజు ఆహ్వానం మేరకు వారి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆయన, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని బలసాని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు రూరల్, గుంటూరు అర్బన్ మండలాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెరువుకొమ్ముపాలెం గ్రామమంతా శోకసంద్రం !

నీటి కుంటలో మునిగి నలుగురు చిన్నారుల మృతి – –వేసవి సెలవుల ఆనందం విషాదంగా మారింది

స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు వెళ్లిన చిన్నారులు తిరిగిరాని లోకాలకు –ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెం సమీపంలో ఘటన

నీటి కుంటలో ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు గల్లంతు –మూడున్నర గంటలపాటు గజ ఈతగాళ్లు, పోలీసులు కలిసి గాలింపు చర్యలు

ఒక్కొక్కరుగా వెలుగులోకి వచ్చిన మృతదేహాలు –మృతుల్లో ఇద్దరు సొంత అన్నదమ్ములు

ఆ కుటుంబంలో మరింతగా పెరిగిన విషాదం –హృదయాలను కలచివేసిన తల్లిదండ్రుల ఆర్తనాదాలు

నీటి కుంట ఒడ్డున దుస్తులు, చెప్పులు కనిపించడంతో స్థానికులు అప్రమత్తం –చిన్నారులు కళ్లముందే ఆడుతూ వెళ్లి ఇలా ప్రాణాలు కోల్పోవడంతో

కన్నీటి సంద్రంలో మునిగిపోయిన గ్రామం –ఈ ఘటనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు సానుభూతి –పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

**వేసవి సెలవుల ఆనందం ఒక్కసారిగా విషాదంగా మారింది. స్నేహితులతో కలిసి సరదాగా గడపాలని నీటి కుంట వద్దకు వెళ్లిన నలుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతై ప్రాణాలు కోల్పోవడం ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెం ప్రాంతాన్ని తీవ్ర శోకంలో ముంచింది. క్షణాల్లోనే ఆటపాటలతో ఉన్న పిల్లలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని మూడున్నర గంటలపాటు గాలింపు చర్యలు చేపట్టగా నలుగురు చిన్నారుల మృతదేహాలు వెలికితీశారు. ఇద్దరు సొంత అన్నదమ్ములు ఉండటంతో ఆ కుటుంబంలో విషాదం మరింతగా పెరిగింది. చిన్నారులు కుంట వద్ద దుస్తులు, చెప్పులు వదిలి ఈతకు దిగినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కళ్లముందే ఆడుకుంటూ వెళ్లిన పిల్లలు ఇలా ప్రాణాలు కోల్పోవడంతో గ్రామమంతా కన్నీటి సంద్రంలో మునిగిపోయింది. అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**



ఒంగోలు, సింధూరదర్శిని:అసలే వేసవి కాలం. నడినెత్తిన సూర్యుడు తన ప్రతాపంతో విరుచుకుపడుతున్నారు. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇక వృద్ధులు, చిన్నారులు అయితే ఉక్కపోతతో అల్లాడిపోతున్న సంగతి తెలిసిందే. వేసవి సెలవులు కావడం…స్నేహితులంతా ఉండటంతో ఎండల నుంచి ఉపశమనం కోసం కొందరు విద్యార్థులు ప్రమాదకరమైన కుంటలు, నదులు, చెరువుల్లో దిగి ప్రాణాలు కోల్పోతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి అభిరామ్?, సుశాంత్? ఇద్దరూ అన్నదమ్ములు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

నలుగురు చిన్నారులు గ్రామ సమీపంలోని నీటి కుంటలో ఈతకు వెళ్లగా ఈ ఘటన జరిగింది. నీటి కుంటలో ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు గల్లంతైనట్టు స్థానికులు గుర్తించారు. చిన్నారుల దుస్తులు, చెప్పులు నీటి కుంట ఒడ్డున ఉండటంతో ఈతకు వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో నీటి కుంటలో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం చిన్ను మృతదేహం కూడా లభ్యమైంది. చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్లముందే ఆడుకుంటూ వెళ్లిన పిల్లలు ఇలా ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా తల్లడిల్లిపోతున్నారు. దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మంత్రి డీఎస్‌బీవీ స్వామి దిగ్భ్రాంతి

చెరువు కొమ్ముపాలెంలో చోటు చేసుకున్న విషాద ఘటనూ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డీఎస్‌బీవీ స్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేశారు.









విషాద ఘటన ఒకటి ఒంగోలు సమీపంలో జరిగింది. నలుగురు చిన్నారులు నీటి కుంటలో పడి మృతి చెందారు. దీంతో ఆ ప్రాంతంలో విషాదచ్ఛాయలు అలముకున్నాయి.

ప్రకాశం జిల్లా ఒంగోలులో విషాదం నెలకొంది. ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలోని నీటి కుంటలో ఈతకు వెళ్లి గల్లంతైన నలుగురు చిన్నారులు గల్లతయ్యారు. దాదారు మూడున్నర గంటల గాలింపు చర్యల అనంతరం వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు కరేటి అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), ఇల్లా దినేశ్ (10) పొదిలి చిన్ను(11). పోలీసులు, సహాయక సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలు వెలికి తీశారు. మృతుల్లో చిన్నారులు కుంటలో గల్లంతవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు.

శోకసంద్రంలో తల్లిదండ్రులు: నిన్నటి వరకూ తమతో అల్లరి చేస్తూ ఆనందంగా గడిపిన పిల్లల్ని ఇకపై వాళ్లెప్పుడూ చూడలేమని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు చిన్నారుల తల్లితండ్రులు. వారిని చూసిన వాళ్లంతా భావోద్వేగానికి గురయ్యారు. చిన్నారుల మృతితో ఊరంతా విషాదఛాయల అలుముకున్నాయి.

నలుగురు చిన్నారుల మృతదేహాలు లభ్యం

ఇకపోతే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో అభిరామ్, సుశాంత్‌లు సొంత అన్నదమ్ములుగా తేలింది. తొలుత అభిమారామ్, సుశాంత్, దినేష్ మృతదేహాలు లభ్యమయ్యాయి.








## వేమూరు నియోజకవర్గ ప్రజలకు నేడు ప్రత్యేక పీజీఆర్ఎస్ అవకాశం




బాపట్ల సింధూరదర్శిని: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న "వన్ మంత్ ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా అమృతలూరు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నేడు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ వెల్లడించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు అదనంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో కూడా ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేమూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఎమ్మెల్యే నక్క ఆనందబాబు పాల్గొని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కార చర్యల కోసం సూచనలు చేయనున్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుల వివరాల కోసం 1100 నంబర్‌ను లేదా మీకోసం పోర్టల్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.

## అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం



ఇంకొల్లు సింధూరదర్శిని: ఇంకొల్లు మండలంలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లతో తహశీల్దారు ఏవిఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో తహశీల్దారు మాట్లాడుతూ తప్పులు అవకతవకులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయడమే స్పెషల్ ఇంటెన్సు రివిజన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు ప్రతి అర్హుడైన వ్యక్తికీ ఓటు హక్కు కల్పించాలని అనర్హులైన వ్యక్తులు హోటల్ జాబితాలో ఉండరాదని తెలియజేశారు కార్యక్రమంలో బిఎల్ఓ లకు బి ఎల్ ఏ లను పరిచయం చేయడం జరిగింది. బూతులు ఏ ఒక్క ఓటర్ అయినా మిగిలిపోతే బియ్యలేదు వారికి ఓటు హక్కు కల్పించుటకు బిఎల్వు సంప్రదించాలని బిఎల్వోలు, బీఏలు చూపిన ఓటరు యొక్క వివరాలను పరిశీలించి అర్హులైన వారిని నమోదు చేయాలని తెలిపారు. బియ్యలేదు బిఎల్వోలకు సహకరించి పూర్తిస్థాయిలో హోటల్ జాబితాను స్వచ్ఛీకరణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, ఏం సి చైర్మన్ గుంజి వెంకట్రావు, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిన్ని పూర్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, సిపిఎం అధ్యక్షులు నాగండ్ల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కరి శ్రీనివాసరావు, పాలేరు రామకృష్ణ వడ్లమూడి సాంబయ్య తెలుగుదేశం మరియు వైఎస్ఆర్ సీపీ పార్టీల బిఎల్ఎలు బిఎల్వోలు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి





కడప సింధూరదర్శిని:అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్న రాజంపేట పట్టణం లో ఉన్న విద్యా సంస్థ ల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక రాజంపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువు నే వ్యాపార కేంద్రం గా మార్చుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తూ విద్యాసంస్థలకు ఎలాంటి గుర్తింపు,మౌలిక సదుపాయాలు లేకున్నా బురిడీ మాటలతో వేల, లక్షల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర దోపిడీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా పుస్తకాల పేరుతో మరియు మెయింటినెన్స్ ఫీజులని ఇబ్బంది పెట్టి ముక్కు పిండి వసూలు చేసే విధంగా యాజమాన్యాలకు మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు. ఇలాంటి దోపిడీ జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం వారి మీద చర్యలు తీసుకోకపోవడం పై అధికారుల లోపం స్పష్టంగా కనపడుతుంది వారన్నారు .ఈ పరిస్థితి జిల్లా వ్యాప్తంగా కూడా ఉంది .ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థ లని, గుర్తింపు లేని విద్యా సంస్థ ని వెంటనే సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని పక్షం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన లు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజంపేట నాయకులు వేణుగోపాల్, జాషిఫ్, కైఫ్ తదితరులు.

# విదేశీయుల వివరాలు 24 గంటల్లో ఇవ్వాలి

హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక

విదేశీయుల కదలికలపై నిఘా పెంచడమే లక్ష్యమన్న పోలీసులు


హోటళ్లు,హాస్టళ్లు,ఇంటి యజమానులందరికీ ఈ నిబంధన వర్తింపు




హైదరాబాద్, సింధూరదర్శిని: నగరంలో బస చేసే విదేశీయుల వివరాలను 24 గంటల్లోగా తమకు తెలియజేయాలని నగర పోలీసులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025 ప్రకా రం యజమానులకు, విద్యా సంస్థలకు తాజా అడ్వైజరీ జారీ చేశారు. నిబంధనలు పాటించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గోల్కొండ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) జూన్ 3న ఈ సూచనలు జారీ చేశారు. హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, అద్దె ఇళ్ల యజమానులు, ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు సహా విదేశీయులకు ఆశ్రయం కల్పించే వారందరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. విదేశీ పాస్‌పోర్ట్ హోల్డర్లు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డు ఉన్నవారు, నేపాల్ జాతీయులతో సహా ఏ విదేశీయుడు తమ ప్రాంగణంలో బస చేసినా, నిర్దేశిత ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫారం-××× (ఫారం-సి) సమర్పించాలి. విద్యాసంస్థలు విదేశీ విద్యార్థుల వివరాలను ఫారం-××లో నమోదు చేయాలి. వారు తిరిగి వెళ్లిన వివరాలను కూడా రిపోర్ట్ చేసి, ఆ రికార్డులను కనీసం ఏడాది పాటు భద్రపరచుకోవాలి. 2025 సెప్టెంబర్‌లో అమల్లోకి వచ్చిన కొత్త ఇమ్మిగ్రేషన్ చట్టం అమలులో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్టు పోలీసులు తెలిపారు. దేశంలో విదేశీయుల కదలికలపై పర్యవేక్షణను పటిష్టం చేయడమే దీని లక్ష్యం. తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా వాస్తవాలను దాచిపెట్టినా చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. ఎలాంటి చట్టపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు అందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పోలీసులు కోరారు.

## అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం.. స్తంభించిన ట్రాఫిక్

- మైత్రివనం ప్రాంతంలో అగ్నిప్రమాదం
- తొలుత ఆటబొమ్మల దుకాణంలో మంటలు
- క్రమంగా కేఎస్‌ఆర్ కాంప్లెక్స్‌కు వ్యాప్తి
- ఎలాంటి ప్రాణనష్టం లేదని పోలీసుల వెల్లడి
- పొగ కమ్మేయడంతో నిలిచిపోయిన ట్రాఫిక్



నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మైత్రివనం దగ్గర్లోని కేఎస్‌ఆర్ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. తొలుత ఓ ఆటబొమ్మల దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ మొత్తం వ్యాపించాయి. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వస్తువులు ఉండడంతో మంటలు వేగంగా అంటుకున్నాయి. మైత్రివనం ప్రాంతంలో అనేక ఆఫీసులు, కోచింగ్ సెంటర్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉంటాయనే విషయం తెలిసిందే. మంటల ధాటికి ఆ ప్రాంతమంతా పెద్ద ఎత్తున పొగ అలముకుంది. రోడ్డు కనపడనంత తీవ్రంగా పొగ కమ్మేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నాయి. నాలుగు ఫైరింజన్లు మంటలను ఆర్పుతున్నాయి. మరోవైపు పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు చెలరేగిన వెంటనే షాపింగ్ కాంప్లెక్స్‌లోని వారంతా బయటకు పరిగెత్తుకొచ్చారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని ప్రాథమికంగా పోలీసులు తేల్చారు. కానీ, చాలా దుకాణాలు దగ్ధం అవడంతో ఆస్తి నష్టం మాత్రం భారీగా ఉండే అవకాశం ఉంది. అలాగే షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మరోవైపు సమీపంలోనే మెట్రో స్టేషన్‌లో కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. సర్వీసులు యథావిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.. వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం

పుల్లంపేట సింధూరదర్శిని: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురువారం పుల్లంపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన “చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు” కార్యక్రమం లో భాగంగా పుల్లంపేట వైఎస్సార్ విగ్రహం సర్కిల్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు “బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ” పేరుతో ఇచ్చిన హామీ పత్రాలను ప్రదర్శించి, అనంతరం వాటిని చించి దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సంప్రదాయం పేరుతో మారణహోమం..

ఒక్కరోజే 700కు పైగా తిమింగలాలు, డాల్ఫిన్ల వధ! - ఫారో దీవుల్లో తిమింగలాలు, డాల్ఫిన్ల వేట

సంప్రదాయ వేటలో భాగంగా సముద్ర జీవుల హననం - ఈ ఘటనతో సముద్ర తీరం రక్తసిక్తమైందని తెలిపిన పర్యావరణవేత్తలు

ఈ వేట అమానుషమంటూ అంతర్జాతీయంగా వెల్లువెత్తిన విమర్శలు

జంతు సంరక్షణ చట్టం నుంచి తిమింగలాలను మినహాయించాకే ఈ ఘటన



ఫారో దీవుల్లో సముద్ర జీవుల మారణహోమం తీవ్ర కలకలం రేపుతోంది. మే 27న ఒకేరోజు 700కు పైగా పైలట్ వేల్స్, డాల్ఫిన్లను అత్యంత దారుణంగా వేటాడారు. ఈ ఘటనతో సముద్ర తీర జలాలు రక్తసిక్తమయ్యాయి. ఈ ప్రాంతంలో ఇదొక సంప్రదాయ వేట. దీంతో ఈ వేటపై మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.సీ షెపర్డ్ కన్జర్వేషన్ సొసైటీ నివేదికల ప్రకారం, మూడు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ వేటలో మొత్తం 700కు పైగా తిమింగలాలు, డాల్ఫిన్లను వధించారు. రాజధాని టోర్షావ్న్‌లోని సాండాగెర్డి బేలో 402 పైలట్ వేల్స్, నాలుగు బాటిల్‌నోస్ డాల్ఫిన్లను వేటాడారు. అదే రోజు స్కాలాఫ్జోర్డుర్‌లో 168 అట్లాంటిక్ వైట్-సైడెడ్ డాల్ఫిన్లను, హాల్విక్‌లో 132 వైట్ సైడెడ్ డాల్ఫిన్లను చంపేశారు. గత ఏడాది మొత్తం చంపిన జీవుల సంఖ్యలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువ ఈ ఒక్కరోజే వేటాడటం ఆందోళన కలిగిస్తోంది. నార్త్ అట్లాంటిక్ సముద్రంలోని ఫారో దీవుల్లో శతాబ్దాలుగా వస్తున్న ఈ సంప్రదాయ వేటను నిషేధించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. పడవలను ఉపయోగించి తిమింగలాలు, డాల్ఫిన్లను తీరానికి మళ్లించి, వాటిని చంపి మాంసాన్ని స్థానికులు పంచుకుంటారు. అయితే, ఇటీవలే ఫారో పార్లమెంటు జంతు సంరక్షణ చట్టం నుంచి తిమింగలాలు, డాల్ఫిన్లను మినహాయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్న కొద్ది రోజులకే ఇంత పెద్ద ఎత్తున వేట జరగడం గమనార్హం. ఓ సమయంలో వాటిని చంపేందుకు ఉపయోగించే ఆయుధాలు కొరత ఏర్పడటంతో కొక్కేలు, కత్తులు ఉపయోగించి వాటి శరీరాలను చీల్చారు. దీంతో అవి ఒడ్డున గిలగిల కొట్టుకుంటూ మృతి చెందాయి. సీ షెఫర్డ్‌లోని ఫారో దీవుల డైరెక్టర్ వాలంటీనా క్రాస్ట్ ఈ వేటను ఖండించారు. జంతువులను ఇంత క్రూరంగా హింసించి చంపడం సరికాదని అన్నారు. ఈ సంప్రదాయాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాదులో ‘బర్త్ డే రోడ్’... యూత్‌లో భలే క్రేజ్!

హైదరాబాద్ రోడ్ డివైడర్‌పై బర్త్‌డే వేడుకలు - సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

ఖాజాగూడ రోడ్డుకు ‘బర్త్‌డే రోడ్’ అని పేరు పెట్టిన నెటిజన్లు- ఖరీదైన వేదికలకు బదులుగా యువత ప్రత్యామ్నాయం

భద్రత, పరిశుభ్రతపై వ్యక్తమవుతున్న ఆందోళనలు

హైదరాబాద్, సింధూరదర్శిని: నగరంలో యువత ఓ వింత ట్రెండ్‌కు తెరలేపింది. ఖాజాగూడ లేక్ రోడ్డులోని డివైడర్‌పై అర్ధరాత్రి పూట కేక్‌లు కట్ చేస్తూ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఒకే సమయంలో పదుల సంఖ్యలో గ్రూపులు ఇక్కడ సంబరాలు చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. స్థానిక కంటెంట్ క్రియేటర్ షేర్ చేసిన ఈ వీడియోలో, 10కి పైగా బృందాలు ఒకేసారి డివైడర్‌పై కేక్‌లు, బెలూన్లు, లైట్లతో సందడి చేస్తూ కనిపించాయి. వెళుతున్న ట్రాఫిక్‌ను సైతం లెక్కచేయకుండా వారు ఫోటోలు దిగుతూ వేడుకల్లో మునిగిపోయారు. ఈ వీడియో వైరల్ అవడంతో నెటిజన్లు సరదాగా ఈ ప్రాంతానికి ‘బర్త్‌డే రోడ్’ అని పేరు పెట్టారు. కొందరు ఇది 2022-23 నుంచే ఉన్న పాత అలవాటేనని గుర్తుచేసుకుంటున్నారు. కేఫ్‌లు, రెస్టారెంట్లు




ఖరీదైనవిగా మారడంతో, యువత, విద్యార్థులు ఇలాంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఖాజాగూడ రోడ్డు విశాలంగా, ఆహ్లాదకరంగా ఉండటంతో అర్ధరాత్రి వేడుకలకు ఇది అనువైన ప్రదేశంగా మారింది. నగరాల్లో యువత స్వేచ్ఛగా గడిపేందుకు సరైన పబ్లిక్ స్థలాలు అందుబాటులో లేకపోవడం కూడా ఈ ధోరణికి ఒక కారణంగా పట్టణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ వేడుకలు సరదాగా అనిపించినప్పటికీ, భద్రత, పౌర బాధ్యతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాత్రిపూట ట్రాఫిక్ మధ్య ఇలాంటి సంబరాలు జరుపుకోవడం ప్రమాదకరమని, ప్రమా దాలకు దారితీయవచ్చని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేడుకల అనంతరం కేక్ బాక్సులు, ప్లాస్టిక్ వ్యర్థాలు అక్కడే వదిలేయడం వల్ల పరిశుభ్రత సమస్యలు కూడా వస్తున్నాయి.

# కువైట్ ఎయిర్ పోర్టుపై డ్రోన్ ఇలా పడింది

కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై డ్రోన్ దాడి

దాడి దృశ్యాలను విడుదల చేసిన కువైట్ ప్రభుత్వం

ఇరాన్ దాడి చేసిందన్న కువైట్, ఆరోపణలను ఖండించిన ఇరాన్

కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం నిన్న డ్రోన్ దాడితో దద్దరిల్లిన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్ట్‌లోని టెర్మినల్ 1పైకి దూసుకొచ్చిన ఓ డ్రోన్ భారీ పేలుడుకు కారణమైంది. ఈ ఘటనలో ఒక భారతీయ పౌరుడు మరణించగా, ప్రయాణికులు, సిబ్బంది సహా 63 మందికి పైగా గాయపడ్డారు. దాడి జరిగిన వెంటనే టెర్మినల్ భవనం నిప్పుల గోళంగా మారి, పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఈ భయానక దృశ్యాలు సర్వైలెన్స్ వీడియోలో రికార్డ్ అయ్యాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన సర్వైలెన్స్ ఫుటేజీని ఆ దేశ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ దాడిని ‘ఇరాన్ నేరపూరిత దురాక్రమణ’గా కువైట్ తీవ్రంగా ఖండించింది. కువైట్ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ వీడియోను ‘ఎక్స్’ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేసింది. జూన్ 3న టెర్మినల్ 1పై జరిగిన ఈ దాడి దృశ్యాలను పంచుకుంది. వీడియోలో, డ్రోన్ భవనాన్ని ఢీకొట్టిన వెంటనే టెర్మినల్ పైకప్పు కూలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దాడి వల్ల ప్రాణ నష్టంతో పాటు, తీవ్ర గాయాలు, భారీ ఆస్తి నష్టం జరిగిందని పేర్కొంది. పలు శత్రు డ్రోన్లు తమ పౌర సౌకర్యాలను లక్ష్యంగా చేసుకున్నాయని కువైట్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మండిపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దాడి కారణంగా ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేసి, ఇతర టెర్మినల్స్ నుంచి విమాన రాకపోకలను పునరుద్ధరించారు.



అయితే, ఈ ఆరోపణలను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) తీవ్రంగా ఖండించింది. కువైట్ విమానాశ్రయాన్ని తాము లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేసింది. ఇరాన్ క్షిపణులను అడ్డుకునే ప్రయత్నంలో విఫలమైన అమెరికాకు చెందిన పేట్రియాట్ క్షిపణి పనిచేయకపోవడం వల్లే కూలిపోయిందని, దానివల్లే నష్టం జరిగిందని ఇరాన్ ప్రతివాదన చేస్తోంది. ఇరాన్ వాదనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. ఇది కచ్చితంగా ఉద్దేశపూర్వకంగా చేసిన దాడేనని పేర్కొంది. ఈ దాడితో ఏప్రిల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి తీవ్ర విఘాతం కలిగినట్లయింది.

# పొట్ట చుట్టూ కొవ్వు తగ్గడం లేదా? ఈ 5 సులువైన టిప్స్‌తో చెక్ పెట్టండి!



పస్తులుండటం వల్ల పొట్ట కొవ్వు తగ్గదని డాక్టర్ల సూచన
ప్రతి భోజనంలో ప్రోటీన్ ఉండాలి
రోజూ నడవడం వల్ల మంచి ఫలితం
నిద్రలేమి వల్ల పొట్ట కొవ్వు పెరుగుతుంది
మానసిక ఒత్తిడి తగ్గితేనే బరువు తగ్గుతారు

పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గించుకోవడానికి చాలా మంది రకరకాల డైట్లు, వ్యాయామాలు, సప్లిమెంట్లు వాడుతుంటారు. అయినా సరే ఫలితం లేక విసిగిపోయే వారు చాలా మందే ఉన్నారు. అయితే శరీరంలో ఏదో ఒక భాగంలోనే కొవ్వును తగ్గించడం అనేది అసాధ్యమని.. కానీ సరైన అలవాట్లతో పొట్ట కొవ్వును కరిగించవచ్చని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ పాల్ మాణిక్యం చెబుతున్నారు. ఇందుకోసం ఇంట్లోనే రోజూ పాటించాల్సిన 5 ముఖ్యమైన నియమాలను వివరించారు.

1. తక్కువ తినాలి: బరువు తగ్గాలనుకునే వారు చేసే అతిపెద్ద పొరపాటు తిండిని పూర్తిగా మానేయడం. ఇలా తిండిని విపరీతంగా తగ్గించడం వల్ల శరీరంలో ఒత్తిడి హార్మోన్లు పెరిగి పొట్ట కొవ్వు మరింత మొండిగా మారుతుందని డాక్టర్ పాల్ హెచ్చరిస్తున్నారు. కడుపు మాడ్చుకోకుండా తీసుకునే ఆహార పరిమాణాన్ని (క్యాలరీలను) కొద్దిగా తగ్గించుకుంటే సరిపోతుంది.

2. ప్రోటీన్ తీసుకోవాలి: పొట్ట కొవ్వుపై పోరాటంలో ప్రోటీన్ ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడమే కాకుండా పదే పదే స్నాక్స్ తినాలనే కోరికను తగ్గిస్తుంది. అలాగే బరువు తగ్గే సమయంలో కండరాల రక్షణకు, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి ప్రోటీన్ ఎంతగానో తోడ్పడుతుంది. అందుకే ప్రతి పూట తినే ఆహారంలో ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం మరువద్దు.

3. రోజూ శరీరాన్ని కదిలించాలి: బరువు తగ్గడానికి రోజూ జిమ్‌కు వెళ్లి భారీ వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదు. రోజూ కాసేపు నడవడం, తేలికపాటి వెయిట్ ట్రైనింగ్ చేయడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వారానికి ఒకసారి ఎప్పుడో ఎక్కువ సమయం వర్కౌట్లు చేయడం కంటే.. రోజూ కాస్తయినా శరీరాన్ని కదిలించడం చాలా ముఖ్యం.

4. నిద్రను అస్సలు తగ్గించవద్దు: బొజ్జ పెరగడానికి నిద్రలేమి కూడా ఒక ప్రధాన కారణం అని వైద్యులు చెబుతున్నారు. నిద్ర సరిపోకపోతే ఆకలిని పెంచే హార్మోన్లు విడుదలై.. ఎక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాన్ని తినాలనిపిస్తుంది. ఇది రక్తంలో చక్కెర అసమతుల్యతకు దారితీసి కొవ్వు అంతా పొట్ట భాగంలోనే పేరుకుపోయేలా చేస్తుంది. కాబట్టి పొట్ట తగ్గాలనుకునే వారు ప్రతి రాత్రి 7 నుంచి 9 గంటల పాటు కచ్చితంగా నిద్రపోవాలి.

5. మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి: బరువు తగ్గే ప్రయాణంలో మానసిక ఒత్తిడి అతిపెద్ద శత్రువు లాంటిది. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరిగి కొవ్వును నేరుగా పొట్ట వైపునకే మళ్లిస్తాయి. అందుకే ధ్యానం, ప్రకృతిలో నడవడం లేదా నచ్చిన హాబీలకు సమయం కేటాయించడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవాలి. రాత్రికి రాత్రే బరువు తగ్గిస్తామనే ప్రకటనలను నమ్మవద్దని డాక్టర్ పాల్ స్పష్టం చేశారు.



# పంత్ పరిస్థితులకు తగ్గట్లుగా ఆడాలి..

- అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటే సూచన
- ఆఫ్ఘన్‌తో శనివారం ఏకైక టెస్ట్ సిరీస్ ప్రారంభం
- వైసకెప్టెన్సీ తొలగింపుపై పంత్‌కు బాధలేదన్న అసిస్టెంట్ కోచ్
- నాయకత్వానికి అధికారిక పదవులు అవసరం లేదని వ్యాఖ్య
- సరైన నిర్ణయాలు తీసుకోవడంపైనే దృష్టి పెట్టాలని సూచన

టీమ్ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా తన బ్యాటింగ్ శైలిని మార్చుకోవాలని భారత జట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటే సూచించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో శనివారం ప్రారంభం కానున్న ఏకైక టెస్టు మ్యాచ్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నాయకుడిగా ఎదగడానికి అధికారికంగా ఎలాంటి పదవులు అవసరం లేదని డష్కాటే అభిప్రాయపడ్డాడు. ఆటలో జట్టు పరిస్థితిని బట్టి సరైన నిర్ణయాలు తీసుకోవడంపైనే పంత్ దృష్టి పెట్టాలని సూచించాడు. గత నెలలో ఆఫ్ఘనిస్థాన్ టెస్టు కోసం జట్టును ప్రకటించిన సమయంలో పంత్‌ను బీసీసీఐ వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై స్పందించిన డష్కాటే.. వైస్ కెప్టెన్ పదవి నుంచి తీసేయడంపై పంత్‌కు ఎలాంటి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు లేవని స్పష్టం చేశాడు. అతడు ఈ మార్పును చాలా సానుకూలంగా తీసుకున్నట్లు చెప్పాడు. పంత్ ఇప్పటివరకు 49 టెస్టుల్లో 42.91 సగటుతో మొత్తం 3,476 పరుగులు చేశాడు. అతడి దూకుడుగా ఆడే శైలి భారత్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించినప్పటికీ.. కొన్నిసార్లు అనవసరమైన షాట్లు ఆడి వికెట్ పారేసుకుంటారనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో పంత్ ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 12.25 సగటుతో 49 పరుగులు మాత్రమే చేయగలిగాడు. వైస్ కెప్టెన్సీ కోల్పోయినప్పటికీ ఆఫ్ఘన్‌తో జరిగే టెస్టు మ్యాచ్ కోసం ఎంపిక చేసిన 15 మంది సభ్యుల భారత జట్టులో పంత్ కొనసాగుతున్నాడు. ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా.. కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. పంత్‌తో పాటు యశస్వీ జైస్వాల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ధ్రువ్ జురెల్ ఈ జట్టులో చోటు దక్కించుకున్నారు.

# సిద్ధవటం కోటలో విద్యార్థుల సందడి

సిద్ధవటం, సింధూరదర్శిని: పురావస్తు శాఖ పరిధిలోని కోటను విద్యార్థులు తిలకించారు మండల కేంద్రమైన సిద్ధవటం కోటను కడప నగరంలోని జెఎస్, ఓఎస్, ఆర్గ నైజేషన్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అకాడమీకి చెందిన 67 మంది విద్యార్థులు కోటలోని, మొదటి ముఖద్వారం, మంటపాలు, పార్కు, దర్గా, రాణి స్థానపు ఘట్టం పలు పురాతనమైన శిల్పాలు తిలకించారు ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ కోటలోని పురాతనమైన కట్టడాలు తిలకించి విద్యార్థులకు అలనాటి రాజులు పాలించిన కోట విశిష్టతపై విద్యార్థులకు తెలిపామని సిద్ధవటం మహా పుణ్యక్షేత్రమైన గ్రామమని శ్రీశైలం కు దక్షిణ ముఖ ద్వారంలో భాగంగా ఉన్న సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం గురించి విద్యార్థులకు తెలియజేశామని కోటలో టూరిస్టులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కోటను అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ ఫేక్ బుక్‌లెట్‌లోని అబద్ధాలను నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరు: ఎంఏ షరీఫ్

గొడ్డలి వేట్లు, వెన్నుపోట్లు వైసీపీ పేటెంట్లన్న టీడీపీ - ప్రజాదరణను పక్కదారి పట్టించేందుకే ఫేక్ బుక్‌లెట్ తీసుకువచ్చారని విమర్శలు
బాబాయ్ హత్య నిందితులకు జగన్ అండగా నిలిచారని ఆరోపణ - సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడి
జగన్ హయాంలో రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం

అమరావతి, సింధూరదర్శిని:వైసీపీ నాయకత్వంపై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వెన్నుపోట్లు, గొడ్డలి వేట్లు వైసీపీకి పేటెంట్లు అని, జగన్ తన 'జగనాసుర రక్తచరిత్ర'ను పక్కదారి పట్టించేందుకే 'ఫేక్ బుక్‌లెట్' పేరుతో కొత్త నాటకాలకు తెరతీశారని ఆయన మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలి వేటుతో హత్య చేసిన నిందితులను జగన్ వెనకేసుకొస్తున్నారని షరీఫ్ ఆరోపించారు. కే. శివశంకర్ స్థాపించిన వైసీపీని జగన్ కబ్జా చేశారని, సొంత తల్లికి, చెల్లికి కూడా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 85 శాతం నెరవేర్చలేదని, సంపూర్ణ మద్య నిషేధం పేరుతో కల్తీ మద్యాన్ని అమ్మి వేల కోట్లు దండుకున్నారని అన్నారు. విద్యుత్, ఆర్టీసీ



ఛార్జీలను పలుమార్లు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారని గుర్తు చేశారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందని షరీఫ్ పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామన్నారు. పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వివరించారు. 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీని భర్తీ చేయడంతో పాటు, మూతపడిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని తెలిపారు. అమరావతిపై మూడు ముక్కలాట ఆడిన జగన్, ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త డ్రామాకు తెరతీశారని ఎద్దేవా చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి 164 సీట్ల భారీ మెజారిటీ ఇచ్చారని, ఇప్పుడు జగన్ రెడ్డి ఫేక్ బుక్‌లెట్‌లోని అబద్ధాలను నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరని షరీఫ్ స్పష్టం చేశారు.

# తోతపూరి మామిడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

తోతపూరి పరిస్థితులపై పల్ప్ పరిశ్రమలు, బాట్లింగ్ కంపెనీలతో మంత్రి అచ్చెన్న సమీక్ష

అమరావతి, సింధూరదర్శిని:తోతపూరి మామిడి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు న్యాయమైన ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తోతపూరి మామిడి ప్రస్తుత సీజన్ పరిస్థితులు, మామిడి గుజ్జు (పల్ప్) ప్రాసెసింగ్, కొనుగోలు ఏర్పాట్లపై బుధవారం వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 78వేల హెక్టార్లలో తోతపూరి సాగు జరుగుతోందని, ఈ పంటపై వేలాది మంది రైతుల జీవనోపాధి ఆధారపడి ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ ఏడాది కొంత మేర దిగుబడి తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు. గత సీజన్‌లో కోకాకోలా, పార్లే, పెప్సీ వంటి ప్రముఖ పానీయాల సంస్థలు పెద్ద ఎత్తున మామిడి పల్ప్ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని మంత్రి అభినందించారు. ఈ ఏడాది కూడా గత సంవత్సరం మాదిరిగానే కొనుగోలు ఆర్డర్లు ఇవ్వాలని ఆయా సంస్థలను కోరారు. మామిడి పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు వ్యాపారుల ద్వారా కాకుండా నేరుగా రైతుల నుంచే పండ్లను కొనుగోలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తోతపూరి పండ్ల కొనుగోలు విషయంలో రైతుల్లో ఎలాంటి అపోహలు, ఆందోళనలు లేకుండా అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. పూర్తిగా పరిపక్వత చెందిన నాణ్యమైన ప్రతి పండును కొనుగోలు చేస్తామని, చివరి పండు వరకు రైతులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని



తెలిపారు. పండ్ల నాణ్యత మెరుగుదలకు తోడ్పడే ఫ్రూట్ కవర్ల వినియోగాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని తెలిపారు. ఒకేసారి కోతలు చేపట్టడం వల్ల మార్కెట్‌పై ఒత్తిడి పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉంటుందని, అందువల్ల దశలవారీగా కోతలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా అధికారులకు మంత్రి సూచించారు. దీనివల్ల నాణ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు మెరుగైన ధర లభిస్తుందని తెలిపారు. తమిళనాడులోని కృష్ణగిరి మార్కెట్‌లో తక్కువ ధరలు నమోదవుతున్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం తమిళనాడు రాష్ట్ర అధికారులతో చర్చలు జరిపి, మూడు రాష్ట్రాల్లో (ఏపి, తమిళనాడు, కర్ణాటక) సమాన ధరల విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుత సీజన్ ముగిసే వరకు జిల్లా యంత్రాంగం పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తోతపూరి మామిడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తుందని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్యను చేపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

**విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలి**

ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ దశలవారీ కోతలు, పరిపక్వ పండ్ల కోతపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం పల్ప్ ఉత్పత్తికే పరిమితం కాకుండా, మామిడి ఆధారిత విలువ వృద్ధి ఉత్పత్తుల తయారీపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మామిడి తొక్కలు, గింజల వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాలపై సాంకేతిక అవగాహన కల్పించేందుకు మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నటాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరెంజ్ కేటగిరీలో ఉన్న పల్ప్ పరిశ్రమలను గ్రీన్ కేటగిరీలోకి మార్చే అంశాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలిస్తామని వెల్లడించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 7.80 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదవుతుందని ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు వివరించారు. ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 25 నుంచి 30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, ఇతర మామిడి రకాలతో పోలిస్తే తోతపూరి పరిస్థితి మెరుగ్గానే ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 44 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా, వీటిలో 37 యూనిట్లు ఈ సీజన్‌లో కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. వీటి మొత్తం ప్రాసెసింగ్ సామర్థ్యం సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఇప్పటికే 20 యూనిట్లు కార్యకలాపాలు ప్రారంభించగా, వాటిలో 13 యూనిట్లు అల్ఫాన్సో, 7 యూనిట్లు తోతపూరి మామిడి ప్రాసెసింగ్ చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో తోటపూరి మామిడి ధర కిలోకు రూ.7 నుంచి రూ.7.50 మధ్య కొనసాగుతోందన్నారు.ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, ఉద్యానవన శాఖ డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, ఉద్యానవన శాఖ అధికారులు, మామిడి పల్ప్ ప్రాసెసర్లు, బాట్లింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్

## 'పెద్ది' - మూవీ రివ్యూ!

చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కించిన సినిమానే 'పెద్ది'. ఈ కథపై కసరత్తు చేయడానికి బుచ్చిబాబు చాలా కాలమే కష్టపడ్డాడు. బుచ్చిబాబుపై నమ్మకంతో చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి కూడా చాలా సమయమే తీసుకున్నాడు. స్పోర్ట్స్ డ్రామాతో కూడిన కంటెంట్ కావడం, చరణ్ - జాన్వీ కలిసి తొలిసారిగా నటించిన సినిమా కావడంతో సహజంగానే అందరిలో ఆసక్తి పెరిగింది. ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచిన బాణీలకు మంచి రెస్పాన్స్ రావడంతో అంచనాలు పెరిగాయి. అలాంటి అంచనాల మధ్య ఈ రోజు (జూన్ 4)న ఈ సినిమా థియేటర్లకు వచ్చింది.

'విజయనగరం' జిల్లా పరిధిలోని కొండకింద ఊరు అది. అందువలన అందరూ దానిని 'కొండకింద ఊరు' అనే పేరుతోనే పిలుస్తుంటారు. అంతకు మించి ఆ ఊరుకంటూ ఒక పేరు లేదు. 450 కుటుంబాల వారు కలిసి నివసించే ఈ ఊరులో ఎవరికీ ఓటు హక్కు అనేది లేదు. ఆ ఊరు మీదుగా వెళ్లే ట్రైన్ అక్కడ ఆగదు. ఎంతదూరమైనా వాళ్లు కాలిబాటలో వెళ్లాల్సిందే. ఆ ఊళ్లో రైలు ఆగేలా చేయడం కోసం, 30 ఏళ్లుగా 'అప్పల సూరి' (జగపతి బాబు) ప్రయత్నిస్తూ ఉంటాడు. గవర్నమెంటు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉంటాడు.

కొండకింద ఊరుకి చెందిన యువకుడే 'పెద్ది'. తన తల్లితో కలిసి అతను అక్కడ నివసిస్తూ ఉంటాడు. 'బెల్లం బట్టీ'లో పనిచేసే పెద్ది, 'ఆటకూలి'గా క్రికెట్ ఆడుతూ ఉంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో అతనితో సమానమైన ఆటగాడు లేడని అంతా చెప్పుకుంటూ ఉంటారు. అది ఆ ప్రాంతంలోని కలవారి కుటుంబాలకు చెందిన యువకులకు అసూయగా కూడా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాంతంలో రాజకీయనాయకుడైన సుభద్ర రాజు (రావు రమేశ్) కూతురైన అచ్చియమ్మ (జాన్వీకపూర్)పై 'పెద్ది'మనసు పారేసుకుంటాడు.

కొండకింద ఊరులో రైలు ఆగేలా చేయడం కోసం 'సూరి' ప్రాణత్యాగం చేస్తాడు. అతని మరణం పెద్దిని కలవరపెడుతుంది .. ఆలోచింపజేస్తుంది. ఒక మనిషికైనా .. గ్రామానికైనా గుర్తింపు ఎంత అవసరమనేది అతనికి అర్థమవుతుంది. తన గ్రామానికి గుర్తింపు రావాలంటే ముందుగా తాను గుర్తింపును సంపాదించుకోవాలి. అది జరగాలంటే తాను ఎంచుకున్న రంగంలో తాను గెలవాలి అని నిర్ణయించుకుంటాడు. అందుకోసం పెద్ది చేసే పోరాటమే ఈ సినిమా కథ.

పాతికేళ్లకే పాతబడి పోవద్దు.. చేసేదేమైనా ఉంటే ఇప్పుడే చేసేయి .. నిదానంగా చేయొచ్చులే అని తాపీగా కూర్చోవడానికి మళ్లీ పుడతామా ఏంటి? అనే ఆలోచనా విధానంతో ఉండే ఒక కొండ ప్రాంతానికి చెందిన యువకుడి కథ ఇది. ఆట అనేది డబ్బుల కోసం కాదు .. పేరు కోసం ఆడాలి. అప్పుడే అది తన ఊరుకి కూడా గుర్తింపును తెస్తుందని తెలుసుకుని, ఆ దిశగా పోరాటాన్ని సాగించిన ఒక యోధుడి కథ ఇది.

దర్శకుడు బుచ్చిబాబు ఈ స్పోర్ట్స్ డ్రామాలో మూడు ఆటలను టచ్ చేశాడు. క్రికెట్ .. కుస్తీ .. పరుగు పందాలను చూపిస్తూ వెళ్లాడు. నిజానికి ఒక కథలో ఈ మూడు అంశాలను ఆసక్తికరంగా ఆవిష్కరించడం కత్తిమీద సాము వంటిదే. అయినా భారీస్థాయిలో అందుకు సంబ ంధించిన సన్నివేశాలను ఆవిష్కరిస్తూ వెళ్లాడు. ఎమోషనల్ గా కనెక్ట్ చేస్తూ వెళ్లాడు. అయితే ఉన్న సమయమంతా ఆటలకే సరిపోవడంతో, లవ్.. రొమాన్స్ .. ఇతర వినోదపరమైన అంశాలకు చోటు లేకుండా పోవడం అసంతృప్తిని కలిగిస్తుంది.

బుచ్చిబాబు చేసిన మరోసాహసం ఏమిటంటే ఒక పవర్ఫుల్ విలన్ అంటూ లేకుండా, కథానాయకుడి చుట్టూ ఉన్న పరిస్థితులనే విలన్‌గా చూపిస్తూ వెళ్లడం. దాంతో హీరోకి ఏవైపు నుంచి ఏ ప్రమాదం ముంచు కొస్తుందో అనే ఒక టెన్షన్ లేకుండా ఆడియన్స్ కూల్ గా చూస్తుంటారు. ఇక జాన్వీ కపూర్ పాత్ర తెరపై అక్కడక్కడా కాకుండా, అప్పుడ ప్పుడు మాత్రమే కనిపిస్తుంది. ఆమె పాత్రపై ఏ మాత్రం ఫోకస్ పెట్టకపోవడం కనిపిస్తుంది. ఐటమ్ సాంగ్ కి ముందు .. వెనుక అన్నట్టుగా ఉంటుంది ఆమె పాత్ర ధోరణి. హీరోతో ప్రేమ వ్యవహారం పెద్దగా ముదరకుండానే, ఆమె అతని పేరు చెప్పి 'తాళి' కట్టేసుకోవడం ప్రేక్షకులు బిత్తరపోయేలా చేస్తుంది. రావు రమేశ్ లాంటి ఆర్టిస్టు కూడా, తెరపై ఆమె తండ్రి అనిపించుకుని వెళ్లిపోవడం ఆశ్చర్యం.

తెరపై అప్పటికప్పుడు పుట్టుకొచ్చి ఆ తరువాత అదృశ్యమైపోయే పాత్రలు చాలానే కనిపిస్తాయి. ఒకటి రెండు చిన్న పాత్రలను హైలైట్ చేసిన బుచ్చిబాబు, మరికొన్ని ముఖ్యమైన పాత్రలను వదిలేశాడు. చరణ్ పాత్రను డిజైన్ చేసిన విషయంలో మాత్రం ఆయనను అభినందించవలసిందే. చరణ్ ఎంతగా



కష్టపడ్డాడనేది మాత్రం ప్రతి ఫ్రేమ్ చెబుతూనే ఉంటుంది. ఇక ఆ తరువాత స్థానంలో జగపతిబాబు .. శివరాజ్ కుమార్ పాత్రలు మినహా ఎవరూ పెద్దగా ప్రభావితం చేయలేకపోయారు. శ్రుతి హాసన్ స్పెషల్ సాంగ్ విజిల్స్ కొట్టించలేకపోయింది.

నిర్మాణ విలువలు బాగున్నాయి. తెరపై రత్నవేలు ఆవిష్కరించిన దృశ్యాలు ఆకట్టుకుంటాయి. ఏఆర్ రెహ్మాన్ సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలం అనే చెప్పాలి. నవీన్ నూలి ఎడిటింగ్ కూడా మంచి మార్కులు కొట్టేస్తుంది. యాక్షన్ సీక్వెన్స్ ను డిజైన్ చేసిన తీరు .. కొరియోగ్రఫీ గొప్పగా అనిపిస్తాయి. సందర్భానుసారంగా అక్కడక్కడా కొన్ని డైలాగులు మనసును పట్టుకుంటాయి.

'నీకంటూ ఒక గుర్తింపు దక్కాలంటే నీ గెలుపు కనిపించాలి . లేదంటే ఆ గెలుపు శబ్దం వినిపించాలి. అంతవరకూ నువ్వు పరిగెడుతూనే ఉండాలి' అనే ఒక సందేశాన్ని ఇచ్చిన తీరు బాగుంది. అయితే ఆటలకి సంబంధించిన కోటా పెరిగిపోయి, లవ్ .. రొమాన్స్ .. మాస్ ఆడియన్స్ ఆశించే వినోదం వాటా తగ్గడం కాస్త అసంతృప్తిని కలిగిస్తుంది. ఫ్యామిలీ ఆడియన్స్ మొగ్గు చూపితే, చరణ్ పడిన కష్టం ఫలించినట్టే అవుతుంది.

సినిమా వివరాలు
సినిమా పేరు: పెద్ది
విడుదల తేదీ: 2026-06-04
తారాగణం: రామ్ చరణ్,, జాన్వీ కపూర్, జగపతిబాబు, శివ రాజ్ కుమార్,, దివ్యేందు,
దర్శకుడు: బుచ్చి బాబు సన
సంగీతం: ఏ ఆర్ రెహమాన్
బ్యానర్: మైత్రీమూవీ మేకర్స్ - సుకుమార్ రైటింగ్స్
సమీక్ష: పెద్దింటి
పెద్ది రేటింగ్: 5కి 2.75

## ప్రశాంత్ నీల్ కి జూనియర్ ఎన్టీఆర్ గ్రీటింగ్స్





ఇండియన్ సినిమా రేంజ్‌ను మార్చిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 'డ్రాగన్' (Dragon)ను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ పెట్టిన ఒక క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (అంటే తెలుగులో గారూ అని అర్థం) అని సంబోధించడం ఇటు తెలుగు, అటు కన్నడ భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. థియేటర్లలో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అప్‌డేట్ ఎన్టీఆర్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.



సంజీదా షేక్ యొక్క స్టైలిష్ అవుట్‌డోర్ ప్రదర్శన: ఒక చెక్క స్తంభానికి ఆనుకుని, తన పొడవాటి నల్లని జుట్టు కిందకు జారుతుండగా, సూర్యకాంతి ప్రసరిస్తున్న బహిరంగ ప్రదేశంలో ఆమె నిశ్శబ్దమైన ఆత్మవిశ్వాసాన్ని మరియు సహజ సౌందర్యాన్ని వెదజల్లుతున్నారు.

## థియేటర్లలో రూ.1800 కోట్ల కలెక్షన్లు.. ఈరోజే ఓటీటీలోకి 'ధురంధర్ 2!

**రాత్రి 7 గంటలకు జియో హాట్‌స్టార్ వేదికగా 'ధురంధర్ 2' డిజిటల్ ప్రీమియర్**
**రేపటి నుంచి అందుబాటులోకి రెగ్యులర్ స్ట్రీమింగ్**
**హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్**

ఇండియన్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్ 2: ది రివెంజ్' ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో రూ. 1800 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో సంచలన విజయం సాధించిన ఈ చిత్రం, ఈరోజు సాయంత్రం నుంచే డిజిటల్ వేదికపైకి రానుంది. భారత్‌లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్' వేదికగా ఈ రోజు రాత్రి 7 గంటలకు ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ ప్రదర్శితం కానుంది, అలాగే జూన్ 5 నుంచి ఈ చిత్రం రెగ్యులర్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంటుంది. థియేటర్లలో కట్ చేసిన కొన్ని సీన్స్, అన్‌ఫిల్టర్డ్ డైలాగ్స్‌తో కూడిన ప్రత్యేక వెర్షన్ కట్‌ను భారత్‌లో జియో హాట్‌స్టార్ స్ట్రీమింగ్ చేస్తుండటం విశేషం. దీనికి ముందు సాయంత్రం ఒక 30 నిమిషాల బిహైండ్-ది-సీన్స్ ప్రీ-షో కూడా ఉండనుంది. ఇక విదేశాల్లోని సినీ అభిమానుల కోసం ఈ మూవీ ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి వచ్చింది.




ఆదిత్య ధార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హై-వోల్టేజ్ స్పై థ్రిల్లర్‌లో రణ్‌వీర్ సింగ్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించారు. థియేటర్లలో మిస్ అయిన వారు లేదా మరోసారి ఈ యాక్షన్ విజువల్ ఫీస్ట్‌ను ఎంజాయ్ చేయాలనుకునే వారు ఈరోజు సాయంత్రం నుంచి ఓటీటీలో చూసేయొచ్చు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662